జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, మార్చి 23, 2026 పేజీలు: 4







## రైతు భరోసా తొలి విడత

# విడుదల

-యాసంగి సీజన్‌కు పెట్టుబడి సాయం

-45 రోజుల్లో రైతుల ఖాతాల్లో నిధులు

- 48 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం..వీక్షించిన రైతాంగం



**మహబూబ్‌నగర్, మార్చి 22**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట్టలో నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో యాసంగి సీజన్‌కు రైతు భరోసా పెట్టుబడి సాయం తొలి విడత నిధులను మంత్రులతో కలిసి విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది రైతులకు రూ. 9 వేల కోట్లను విడతల వారీగా 45 రోజుల్లో వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. తొలి విడతగా రూ. 3,590 కోట్లను విడుదల చేసినట్లు వెల్లడించారు. రైతులు పంట మార్పిడి చేపట్టి కూరగాయలు, జొన్నలు వంటి పంటలను సాగు చేయాలని



# చికెన్ రికార్డ్!

**కిలో ధర రూ 350, 370**

**ఒక్క వారంలోనే రూ.45 దాకా పెరిగిన ధర**

**నిజామాబాద్‌లో రూ.400కు చేరిన వైనం**

**పెళ్లిళ్లు, పండుగలతో చికెన్‌కు భారీ డిమాండ్**

**కోళ్లు బరువు పెరగకపోవడంతో తగ్గిన సరఫరా**

**ఎగుమతుల్లేక తగ్గిన గుడ్డు ధర.. డజను రూ.60**



## ప్రపంచ జల దినోత్సవం నీటి సంరక్షణ మన బాధ్యత

నీటిని కాపాడుతే భవిష్యత్తును కాపాడినట్లే
మనం నీటిని పరీక్షించి ప్రకృతిని నేర్చుకుందాం
సుస్థిరమైన భవిష్యత్తును నిర్మిద్దాం
నీటిని అదా చేయకండి జీవాన్ని కాపాడండి



## రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి

# ‘ఇందిరమ్మ జీవిత బీమా’





తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం, తాజాగా ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా’ పేరుతో నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించనుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికీ జీవిత బీమా సౌకర్యం లభించనుంది.

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,24,234 s

# ప్రపంచ జల దినోత్సవం నీటి సంరక్షణ మన బాధ్యత

**కొల్లాపూర్ మార్చి 22 ప్రజా జ్యోతి**

ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ జల దినోత్సవాన్ని జరుపుకుంటారు. నీటి ప్రాధాన్యతను గుర్తుచేసేందుకు నీటి వనరులను పరిరక్షించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఈ రోజు ఎంతో ముఖ్యమైనది. నీరు ఉంటేనే జీవం అనే నానుడి మనకు తెలిసినదే భూమిపై ఉన్న ప్రతి జీవికి నీరు అత్యవసరం.మన రోజువారీ జీవితంలో నీరు కీలక పాత్ర పోషిస్తుంది త్రాగుటకు,వ్యవసాయానికిపరిశ్రమలకు, పరిశుభ్రతకు నీరు అవసరం. కానీ ప్రస్తుతం నీటి కొరత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది జనాభా పెరుగుదల అటవీ నరికివేత కాలుష్యం వర్షపాతం లోపం వంటి కారణాల వల్ల నీటి వనరులు క్షీణిస్తున్నాయి.

నీటి సంరక్షణ మనందరి బాధ్యత చిన్నచిన్న చర్యలతోనే మనం పెద్ద మార్పును తీసుకురాగలము ఉదాహరణకు.

అవసరమైనంత నీటినే ఉపయోగించడం

లీకేజీలను వెంటనే సరిచేయడం

వర్షపు నీటిని నిల్వ చేయడం (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్)

చెట్లు నాటడం మరియు ప్రకృతిని కాపాడడం

ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించి ఉపయోగించాలి. భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ఇప్పటినుంచే జాగ్రత్తలు తీసుకోవాలి ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి.మొత్తానికి ప్రపంచ జల దినోత్సవం మనకు ఒక సందేశాన్ని ఇస్తుంది నీరు కాపాడితేనే భవిష్యత్తు కాపాడినట్లే మనం నీటిని పరిరక్షించి ప్రకృతిని ప్రేమించి సుస్థిరమైన భవిష్యత్తును నిర్మిద్దాం నీటిని ఆదా చేయకండి జీవాన్ని కాపాడండి.

# రైతుభరోసా విడుదల

క్రితంసారి 9రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తుచేశారు. ఈసారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా మూడు విడతలుగా రైతుభరోసా సహాయం చేస్తామని చెప్పారు. ప్రస్తుతం తొలివిడతగా రూ.3600 కోట్లు, మరో 20 రోజుల్లోగా రూ.2700 కోట్లు, ఆ తర్వాత 20 రోజులకు రూ.2700 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. మొత్తంగా 45 రోజుల్లోపు రూ.9 వేల కోట్లు రైతులందరికీ అందుతాయన్నారు. రుణమాఫీ, రైతుభరోసా, వరిపంటకు బోనస్ విషయంలో రైతులకు లోటు లేకుండా చూసుకున్నామని చెప్పారు. సిద్దిపేట గడ్డపై నుంచి 70లక్షల మంది రైతులకు పెట్టుబడి సహాయం అందించడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. కాగా, రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 68.89 లక్షల మందికి లబ్ధి చేకూరనుందని, మొత్తం రూ.3,446.94 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రభుత్వ విభాగాలు పేర్కొన్నాయి.

# చికెన్ రికార్డ్!



రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయిలో కిలో చికెన్ ధర రూ.350-370కు చేరింది. చికెన్ ధర ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటి సారి అని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఆదివారం(15వ తేదీన) కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.325 ఉండగా.. ఇప్పుడు రూ.370కి చేరింది. అంటే.. వారంలోనే రూ.45 వరకు పెరిగింది. విత్ స్కిన్ చికెన్ (డ్రెస్డ్ చికెన్) కిలో రూ.320 పలకగా, లైవ్ చికెన్ రూ.210-220 మధ్య విక్రయించారు.నిజామాబాద్‌లో ఏకంగా కిలో ధర రూ. 400 పలికింది. ఇక బోన్‌లెస్?న చికెన్ కిలో రూ.700పైనే చెబుతున్నారు. వాస్తవానికి కొంతకాలంగా పెరుగుతూ వచ్చిన చికెన్ ధరలు... ఇటీవల మరింత వేగంగా పెరిగాయి. పంచాయతీ ఎన్నికలు, సమ్మక్క-సారక్క జాతర, ఆ తర్వాత మునిసిపాలిటీ ఎన్నికల ప్రభావానికితోడు పెళ్లిళ్ల సీజన్, రంజాన్ పండుగ నేపథ్యంలో చికెన్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సరఫరా తగ్గిపోవడంతో కిలో రూ.250గా ఉన్న ధర.. పెరుగుతూ వచ్చింది. దీనికి తోడు కొన్ని రోజులుగా వాతావరణ అసమతుల్యత వల్ల కూడా పెద్ద ఎత్తున కోళ్లు చనిపోయాయి. ఫామ్‌ల వద్దే కాకుండా, షాపులకు చేరిన తర్వాత కూడా కోళ్లు మరణిస్తుండటం పరిస్థితిని క్లిష్టంగా మార్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా కోడి పిల్లలను తెచ్చి పెంచుదామనుకునే రైతులు కూడా వెనుకడుగు వేస్తున్నారు.

కొన్ని వారాల క్రితం వరకు హైదరాబాద్ సమీప ప్రాంతాల నుంచే సరఫరా జరిగేదని, ఇప్పుడు సిద్దిపేట, మహబూబ్‌నగర్ వంటి దూర ప్రాంతాల నుంచి కోళ్లు తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చికెన్ షాపుల యజమాన్యాలు చెబుతున్నాయి. మరోవైపు, ఈ కొరతను ఆసరాగా చేసుకుని ప్రముఖ సంస్థలు పరస్పరం కుమ్మక్కై షాపుల యజమానులకు ఇచ్చే మార్జిన్‌ను తగ్గించాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చికెన్ ధర పెరగడంతో చాలా మంది కొనుగోలు తగ్గించారు. గతంలో కిలో తీసుకునే వారు ఇప్పుడు 500-750 గ్రాములే తీసుకుంటున్నారు. ధరలు పెరగడంతో అమ్మకాలు 30-40 శాతం తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇక, నాటు కోడి ధరలైతే మరింత భారంగా మారాయి. గతంలో నాటు కోడి లైవ్ బర్డ్ కిలో రూ.400 ఉండగా, ఇప్పుడు రూ.500కు చేరింది. కాగా, తెలంగాణలో ప్రతి రోజు 11 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతాయని తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం ఎండ..రాత్రిపూట చలి ఉండడంతో వాతావరణ హెచ్చుతగ్గులకు కోళ్లు తట్టుకోలేకపోతున్నాయని చెప్పారు. సాధారణంగా ఇంతకు ముందు ఒక కోడి రెండున్నర నుంచి మూడున్నర కిలోల వరకు బరువు వచ్చేదని, ఇప్పుడు వేసవి ప్రభావం వల్ల కిలోన్నర మాత్రమే ఉంటుందని, బరువు తగ్గడంతో ఆ ప్రభావం ధరపై పడుతోందని వివరించారు. కాగా, చికెన్ ధర పెరుగుతుండగా.. కోడిగుడ్ల ధర మాత్రం పడిపోయింది. నెల క్రితం వరకు గుడ్ల కొరత ఉండడంతో ఒక్క గుడ్డు ధర రూ.8కి చేరింది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఎగుమతులు తగ్గిపోవడంతో దేశీయ మార్కెట్‌లోనే గుడ్ల నిల్వలు పేరుకుపోతున్నాయి. సప్లై పెరిగి డిమాండ్ తగ్గడంతో వాటి ధరలు గణనీయంగా తగ్గాయి. ప్రస్తుతం గుడ్డు ధరను రిటైల్‌గా రూ.4.50 నుంచి రూ.6 వరకు విక్రయిస్తున్నారు. డజను గుడ్లు రూ.60 దాకా అమ్ముతున్నారు.



# రైతు భరోసా తొలి విడత

# విడుదల

సూచించారు. ఈ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలోని 48 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసి రైతులు వీక్షించారు. రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి బొవోల్ల వెంకటేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 2,15,923 మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున తొలి విడత నిధులు సోమవారం వారి ఖాతాల్లో జమ కానున్నట్లు తెలిపారు. రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ లాభదాయకంగా పంటలను సాగు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, రంగారెడ్డిగూడెం సర్పంచ్ కాటేపగ రేవతి ఆనంద్, గుండ్ల పొట్లపల్లి సర్పంచ్ మడమోని మాసయ్య, అగ్రహారం పొట్లపల్లి సర్పంచ్ ఆలోనిపల్లి అనిత సత్యనారాయణ, ఖానాపూర్ సర్పంచ్ పూజారి శేఖర్, వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 'ఇందిరమ్మ జీవిత బీమా'

ోట్ల అంచనాలతో రూపొందించిన ఈ బడ్జెట్‌లో, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు కీలక పథకాలను ప్రకటించారు. అందులో భాగంగానే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అమలుకు ప్రాధాన్యత ఇచ్చారు.

# వరి రైతులకు షాక్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనలో వరి సాగుపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగంలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలు మరియు కేంద్ర ప్రభుత్వ కొనుగోలు పరిమితుల నేపథ్యంలో ఆయన రైతులకు పంట మార్పిడిపై కీలక సూచనలు చేశారు.తెలంగాణ సమాచారంతెలంగాణలో గత కొన్ని ఏళ్లుగా వరి సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. దీనివల్ల ఉత్పత్తి అవుతున్న ధాన్యం అవసరానికి మించి ఉంటోందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రపంచ దేశాలన్నింటికీ బియ్యం సరఫరా చేసినా ఇంకా నిల్వలు మిగిలిపోయే పరిస్థితి ఉందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్‌లో కేవలం 50 లక్షల టన్నుల వరిని మాత్రమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేయగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 70 లక్షల టన్నులు సేకరించింది. ఈ అదనపు నిల్వలను ఏం చేయాలనేది ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలుగా మారింది. నిల్వ ఉంచే సామర్థ్యం లేకపోవడం, ఎగుమతులపై ఆంక్షల వల్ల వరి సాగు రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు.

కష్టం తక్కువని వరి వైపే మొగ్గు

రైతులు వరి సాగు వైపు ఎక్కువగా మొగ్గు చూపడానికి ప్రధాన కారణం అందులో శ్రమ తక్కువగా ఉండటమేనని ముఖ్యమంత్రి విశ్లేషించారు. ఇతర వాణిజ్య పంటలతో పోలిస్తే వరి సాగుకు యాంత్రీకరణ పెరగడం, నీటి సౌకర్యం ఉండటంతో రైతులు సులభమైన పద్ధతిని ఎంచుకుంటున్నారని తెలిపారు. అయితే, కేవలం కష్టం తక్కువని వరి పండించడం వల్ల మార్కెట్‌లో డిమాండ్ తగ్గి, రైతులకు గిట్టుబాటు ధర లభించని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపైనే ఆధారపడకుండా, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రైతులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని ఆయన కోరారు.

ప్రత్యామ్నాయ పంటలే పరిష్కారం

వరికి ప్రత్యామ్నాయంగా లాభసాటి పంటల వైపు మళ్లాలని సీఎం రైతులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా చిరుధాన్యాలు (మిల్లెట్లు), కూరగాయలు, పండ్లు, ఆకుకూరల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వీటిని పండించడం వల్ల మార్కెట్‌లో నిరంతరం డిమాండ్ ఉండటమే కాకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.

# అసెంబ్లీ బడ్జెట్ లో జర్నలిస్టుల ప్రస్తావనే లేదు


## టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు చక్కెర రామచంద్రయ్య

**కొల్లాపూర్ మార్చి 22 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో జర్నలిస్టులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావనే లేదు సమాచార శాఖ ను ప్రభుత్వం మరిచిపోయింది మీడియా అకాడమీ గురించి బడ్జెట్లో ఏమి చెప్పలేదు. బడ్జెట్ లో నిధులను కేటాయించకుండా సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారు? ఇండ్ల స్థలాల గురించి కూడా ఏమీ చెప్పలేదు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు.కనీసం అక్రిడిటేషన్ కూడా ఇవ్వలేదు రెండు యేండ్లుగా గడువును పొడిగించుకుంటూ పోతున్నారు ఇది అన్యాయం కాదా? ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరినా సర్కార్ స్పందించడం లేదువేలాది మంది జర్నలిస్టులు బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఉత్తమ జర్నలిస్టు అవార్డు ల ప్రస్తావనే తేలేదు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకుపోతున్న మీడియా పట్ల పూర్తి నిర్లక్ష్యం కనిపిస్తున్నది అక్రిడిటేషన్స్ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు మహిళా జర్నలిస్టుల సమస్యలపై బడ్జెట్ లో రేఖామాత్రంగా కూడా ప్రస్తావించికపోవడం అన్యాయం.ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు ముఖ్యమంత్రి హమీ ని సైతం బడ్జెట్ లో చెప్పకపోవడం జర్నలిస్టులను ఆవేదన ఆందోళన కు గురిచేస్తున్నది.ఈ విషయం లో ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా జిల్లా మండలంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నివసిస్తామని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు చక్కెర రామచంద్రయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల కుటుంబాలలో అనేక సమస్యలు ఉన్న, వాటిని పరిష్కరించుకొని బయట సమాజంలో జరుగుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి గురించి ప్రభుత్వాలకు చేరవేస్తూ. వాటిని మరల ప్రజలకు వివరిస్తూ తన వంతుగా జర్నలిస్టులకు 40 సంవత్సరాల నుండి జర్నలిజంలో కొనసాగుతున్న వారికి నాటి నుండి నేటి వరకు గుండు సున్న.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వము ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి జర్నలిస్టుల పట్ల మండల్ వైఖరి విడనాలి జర్నలిస్టుల సమస్యలను పరిశీలించి, అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలలో కార్యకర్తలకు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరి జర్నలిస్టులకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. అంటే కనీసం మా జర్నలిస్టు కోటాలో ఉన్న పథకాలను మేము అడుగుతున్నాము వాటిని జర్నలిస్టులకు ఎందుకు అమలు చేయలేకపోతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం పైన ధ్వజమెత్తారు.



# అంగన్వాడిల టీచర్లకు కొత్త ఫోన్లు



**కొల్లాపూర్ మార్చి 22 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉన్న సమాచారం మేరకు.

కొల్లాపూర్ నియోజక వర్గ మండల పరిధిలో ఉన్న గ్రామాలలో అంగన్వాడి టీచర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజాపాలన ప్రభుత్వశీ ద్వారా గ్రామాలలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు 4.జి బి.రామ్ సంసాంగ్ సెల్ ఫోన్ గతంలో ఉన్నది, కానీ పని భారం ఎక్కువ పడడం వలన ఫోన్ సపోర్ట్ చేయడం లేదని అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వానికి కోరగా. మళ్లీ 64 జిబి మెమోరీ సామర్థ్యం ఉన్న ఫోను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది, కొత్త ఫోన్లను గ్రామాలలో అంగన్వాడి టీచర్లకు అందిస్తున్నట్టు ప్రభుత్వ సమాచారం. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో రోజు ఫోన్లో పోషణ్ ట్రాక్టర్ యాప్లో 14 రకాల వివరాలు అప్డేట్ చేయాల్సి ఉంటుంది కాబట్టి గతలో ఉన్న ఫోన్ సపోర్ట్ అందించడం లేదని అన్నారు, వాటి స్థానంలో మళ్లీ టీచర్లకు కొత్త ఫోన్లు ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలకు కొత్త ఫోన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు 38 వేలకు పైగా సాంగ్ ఫోన్లను కొనుగోలు చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం. వీటిని పది రోజుల్లో అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్లకు అందిస్తున్నట్టు ప్రభుత్వం సమాచారం.

# కొల్లాపూర్ లో ప్రతిపక్ష పార్టీల సర్పంచులకు అవమానం

## ప్రోటోకాల్ పాటించకుండా చెక్కులు పంపిణీ

**కొల్లాపూర్ మార్చి 22 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం పరిధిలో ఉన్న సింగోటం గ్రామపంచాయతీ ల ప్రతిపక్ష పార్టీల సర్పంచులకు అవమానం...? ప్రోటోకాల్ పాటించకుండాస్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు అవమానిస్తున్నారా. మొన్న కళ్యాణ లక్ష్మి చెక్కులు వచ్చి రెండు మూడు నెలలు అవుతున్నా గ్రామ సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో నా కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయించడం ఏమిటి.ఇప్పుడేమో గ్రామాలలో ని సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చి పంపిణీ చేయించడం ఏమిటి.ప్రజల మద్దతుతో గెలిచినసర్పంచులను అవమానించి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడం కాదా...రాజ్యాంగం అంటే గౌరవం లేదా. ఎంపీడీవో లాగిన్ లో ఉండే ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు కాంగ్రెస్ పార్టీ నాయకుల దగ్గరికి ఎలా వెళ్లాయి అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రజల మద్దతుతో ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారంగా గెలిచిన సర్పంచ్లను మేము ఎంపీడీవో గారి మీద సంబంధిత అధికారుల మీద కలెక్టర్ గారికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తాం,కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ నరేంద్ర మోడీ గ్రామపంచాయతీలకు నిధులు ఇస్తున్నారు ఆ నిధులు ఏమన్నా బిజెపి పార్టీ అభ్యర్థి గెలిచిన గ్రామ పంచాయతీలకే ఇస్తున్నారా ఏమన్నా, లేదు కదా అన్ని గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ నరేంద్ర మోడీ గారి నిధులు ఇస్తున్నారు కదా. అలాంటప్పుడు గ్రామంలో సర్పంచ్ గా ఉన్న వారిని సభకు పిలవకుండా అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులకు కాంగ్రెస్ పార్టీ నేర్పించిన సభ్యత సంస్కారం ఇదేనా. ఇది భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లే దీనిపైన మాకు ప్రజా పాలన ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ తరపున ప్రజా పాలన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, కొల్లాపూర్ మండల పార్టీ అధ్యక్షులు కేతూరి నారాయణ. మాచినేనిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రయ్య. సింగోటం గ్రామ ఉపసర్పంచ్ సాయి కృష్ణ గౌడ్. జగపతిరావు. మల్లయ్య. మౌలాలి. రామకృష్ణ. మహేష్. తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా యాసంగి నిధులు విడుదల

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 22:**

తెలంగాణ ప్రభుత్వంలో రైతు భరోసా యాసంగి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్నరైతు సోదరులు వివిధ శాఖ అధికారులు రైతు ఉత్సవాలు యాసంగి -2025 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 3:30 గంటలకి రైతు భరోసా విడుదల చేస్తున్న సందర్భంగా అలాగే ఆయిల్ ఫార్మ్ మిల్ సిద్దిపేట జిల్లా నందు ప్రారంభోత్సవ సందర్భంగా మండలంలోని వివిధ రైతు వేదికల్లో సీఎం ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ రూపంలో లైవ్ లో రైతులకు ముఖ్యమంత్రి వివిధ అంశాల మీద మాట్లాడుతుండగా అటు విషయాలు తెలుసుకోవడానికి వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సర్పంచులు జనార్ధన్,బజారి,నాయకులు గాల్ రెడ్డి, రాముడు,రైతులు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా పీపీటీ ప్రవేశ పరీక్ష

## అనాథ , పాక్షిక అనాథ మరియు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా రెసిడెన్షియల్ విద్య

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 22 (ప్రజా జ్యోతి)**

పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ప్రవేశ పరీక్ష ఈరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి డిగ్రీ కాలేజీలో టీఎస్ యుటిఎఫ్ నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు కే బాలాజీ మరియు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నరహరి లతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలోని అనాథ , పాక్షిక అనాథ మరియు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా హైదరాబాద్ లోని ప్రగతినగర్ లో రెసిడెన్షియల్ విద్యను అందించడం జరుగుతుంది. ఈరోజు జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 07 మంది విద్యార్థుల్లో 06మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రశాంతంగా ఈ పరీక్ష నిర్వహించినట్లు వారు తెలిపారు. వారం రోజులు లోపు ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలను వెల్లడిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి పి టి పరీక్ష పరిశీలకులు రమావత్ నాయక్ , ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం

**-ఆరు గ్యారంటీలు11 డిక్లరేషన్లు అన్నీ మోసమే**




గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 22: గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ అంకెల గారడీ తప్పా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదనివిమర్శించారు

దళితులు,బీసీలు,ఎస్సీ, ఎస్టీలు,మైనారిటీలకు ఈ బడ్జెట్ లో న్యాయం చేయలేదు అని అన్నారు బడుగు బలహీన వర్గాల హక్కులను కాల రాసిన బడ్జెట్ ఇది ఒకవైపు 42% రాజకీయ రిజర్వేషన్ల విషయంలో మోసం చేశారు.మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగా మోసం చేశారు బడ్జెట్లో బీసీలకు కేవలం12,511 కోట్లు మాత్రమే కేటాయించడం త్రివ ద్రోహం,ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఇస్తామని చెప్పి,మూడు బడ్జెట్ లో కలిపి కేవలం 33,116 కోట్లు మాత్రమే కేటాయించారు అని,బీసీలను ఓటు బ్యాంక్గా మాత్రమే చూస్తున్నారు అని తక్షణమే బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ అంతా పచ్చి అబద్ధాల పుట్ట అన్నారు ఉమ్మడి పాలమూరుతో పాటు గద్వాలనియోజకవర్గానికి బడ్జెట్ తీవ్ర నిరాశ మిగిల్చిందన్నారు.రూ.3.24లక్షల కోట్ల భారీ బడ్జెట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్పా క్షేత్రస్థాయిలో రైతులు,పేదలకు పైసా ప్రయోజనం లేదని,బడ్జెట్ మొత్తం ముఖ్యమంత్రి ప్రయోజనాల కోసమే అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాకు ఉపయోగపడే నెట్టెంపాడు,బీమా, జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనులకు కాల్వల ఆధునీకరణకు బడ్జెట్లో పైసాకేటాయించలేదన్నారు.పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నా జిల్లా ప్రాజెక్టులపై వివక్ష చూపించారని ఆరోపించారు సాగునీటి రంగానికి ఇచ్చిన రూ.22,615 కోట్లు కేవలం పాత బకాయిలకే సరిపోతాయన్నారు.కొత్త ఆయకట్టుకు నీరు అందించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదన్నారు.ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని ఓట్లు వేయించుకొని ఇప్పుడు బడ్జెట్లో కేవలం రూ.18వేలకోట్లు కేటాయించడం రైతులను దగా చేయడమే ఈ నిధులు రాష్ట్రంలోని రైతులందరికీ పెట్టుబడి సహాయం అందించడానికి ఏ మూలకు సరిపోవని అన్నారు.ఈ బడ్జెట్ రైతాంగాన్ని నట్టేట ముంచిందన్నారు.మిగిలిపోయిన రూ.13వేల కోట్ల నిధుల గురించి బడ్జెట్లో స్పష్టత లేకపోవడం దారుణమైన విషయమన్నారు.తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రెండో విడుత నిధుల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విశ్వసనీయత, విజన్ లేదన్నారు.బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెడితే ప్రభుత్వం కేవలం కాగితపు లెక్కలతో కాలక్షేపం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,సూర్య గౌడ్,పటేల్ జనార్దన్ రెడ్డి,కౌన్సిలర్లు, చంటన్న,గువ్వల గోపాల్,జగదీష్,చిత్తారి కిరణ్,భాస్కర్,రాము,నరసింహులు,కోడిగుడ్ల అప్పర్,రాజు,రఘు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతన్ పల్లి లో మతసామరస్యానికి ప్రతీకగా వీరభద్రేశ్వర స్వామి జాతర



పళ్ళ రసాలు పంపిణీ చేసిన ముస్లిం సోదరులు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 22( ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి జాతర మొదటి రోజు గ్రామంలో భక్తి భావం వెల్లివిరిగా మతాలకు అతీతంగా సాగిన ఒక అద్భుత ఘట్టం అందరిని ఆకట్టుకుంది గంగా జమున తహజీబ్ అనే విధంగా గ్రామంలో తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ సాగుతున్నటువంటి వీరభద్రేశ్వర మహోత్సవ ర్యాలీలో ముస్లిం మైనారిటీ సోదరులు హిందూ సోదరులతో కలిసి ఈ ఉత్సవములు పాల్గొన్నారు అలాగే భక్తిశ్రద్ధల తో ఊరేగింపుగా వచ్చే భక్తులకు జ్యూస్ బాటిళ్లు అందజేసి తమసేవ భావాన్ని చాటుకున్నారు కులమతాల కంటే మానవత్వం, స్నేహభావం గొప్పదని క్యాతన్ పల్లి గ్రామస్తులు ఈ సందర్భంగా నిరూపించారు జాతర అంటే కేవలం ఒక వర్గానిది కాదని ఊరందరి పండగ అని చాటిచెప్పారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు మాట్లాడుతూ మా గ్రామంలో హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసి ఉంటారని వీరభద్రేశ్వర స్వామి జాతరలో ముస్లిం సోదరులు జ్యూస్ బాటిళ్లు సమర్పించడం మతసామరస్యానికి నిదర్శనం అన్నారు ఈ సేవా భావం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులు గ్రామ సర్పంచ్ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 14వ వార్డులో డా. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 22 (ప్రజా జ్యోతి)**
ఈరోజు నారాయణపేట జిల్లా మున్సిపాలిటీలో సుభాష్ రోడ్(14 వ వార్డ్) లో డా. బి ఆర్.అంబేద్కర్ యువజన సంఘం, నారాయణపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించే "చలి వేంద్రం"ను ప్రారంభించిన 7వ కౌన్సిలర్ నాడేపల్లి భరత్ మరియు 14 వ వార్డు కౌన్సిలర్ మనోహర్ గౌడ్ ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మోసటి శ్రీనివాస్, రవికిరణ్, పళ్ళ ఆనంద్,నిఖిల్, మరియు వార్డ్ సీనియర్ నాయకులు తిరుపతమ్మ గారు పాల్గొన్నారు

## కళారంగంలో యశ్వంత్ మాస్టర్కు గుర్తింపు... డైరెక్టర్ పదవి వరం

**- అంతర్జాతీయ స్థాయికి వనపర్తి కళాకారులు**
**- వనపర్తి జిల్లా ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్గా యశ్వంత్ మాస్టర్**




**వనపర్తి ప్రతినిధి, మార్చి 22 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ సారస్వత పరిషత్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆఫ్రికా ఇండియా ఎకానమీ ఫౌండేషన్ (ఎాఐఇఎఫ్) ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్గా యశ్వంత్ మాస్టర్ను నియమించారు. లలిత కళల పట్ల యశ్వంత్ మాస్టర్కు ఉన్న ఆసక్తి, గత కొన్ని సంవత్సరాలుగా కళారంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ఫౌండేషన్ ప్రతినిధులు ఈ బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన పలు డాన్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుకున్న ఆయన అనేక అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాస్టర్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలోని గ్రామీణ కళాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలో నృత్యం పట్ల ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఏఐఈఎఫ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఈఎఫ్ వ్యవస్థాపకుడు డా. ఎం. కతిర్ వెల్, జాతీయ డైరెక్టర్ డా. రేవతి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ డా. ఎస్.కే. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శామ్యూల్కు ఘన సన్మానం

**- జన్మదిన వేడుకల సందర్భంగా శాలువాలతో సత్కారం**

**మహబూబ్నగర్, మార్చి 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ఎస్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ శామ్యూల్కు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ సిబీ శ్రీపూజిత శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సిబీ శ్రీపూజిత మాట్లాడుతూ డాక్టర్ శామ్యూల్ ఉమ్మడి జిల్లాలో ప్రముఖ వైద్యుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. గతంలో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్గా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారని కొనియాడారు. డాక్టర్ శామ్యూల్ కుటుంబ సభ్యులు కూడా వైద్య రంగంలో సేవలందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన ఆ ప్రభువు కృపతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించి, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, టీఎస్ భాస్కర్, బి సన్నీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

